51

ప్రాచీన భగవద్గీతా

గోండాల్ రసశాల ఔషధాశ్రమమువారిచే

సేకరింపబడిన భోజపత్రలిఖిత ప్రతినుండి

745 శ్లోకములతో

ప్రకాశకులు

శ్రీ అనుభవానంద గ్రంథమాల

బాపట్ల-522101 * గుంటూరుజిల్లా

భీమునిపట్నం-531163 * విశాఖజిల్లా

Publication No: 21
సర్వహక్కులు ప్రకాశకులవి

ప్రథమ ముద్రణ : ఆగష్టు 1982
ద్వితీయ ముద్రణ : ఆగష్టు 1990

వెల : రూ 10-00

ప్రతులకు :
1. స్వామి అనుభవానంద యోగ కేంద్ర,
భీమునిపట్నము - 531 163 (విశాఖపట్నము జిల్లా)

2. శ్రీ అనుభవానంద గ్రంథమాల,
M. G. రోడ్, బాపట్ల - 522 101 (గుంటూరు జిల్లా)

ముద్రణ :
సమత ప్రింటర్స్,
బాపట్ల - 522 101
గుంటూరు జిల్లా

-: ఉ పో ద్ఘా త ము :-

'యత్ర యోగేశ్వరః కృష్ణః' అని యోగీశ్వరునిగా, 'కృష్ణో జానాతి వై సమ్యక్' సర్వజ్ఞుడైన మహాపురుషునిగా కీర్తింపబడిన దివ్యమూర్తి శ్రీకృష్ణ పరమాత్మ. అట్టివాడే జగద్గురువుగ 'కృష్ణం వందే జగద్గురుం' అని నమస్సులర్పించింది. 'నిగమో వసుదేవః' ఉపనిషత్తు వసుదేవుడనియు; 'దేవకీ బ్రహ్మవిద్యా సా యాదే వైరుపగీయతే' ఏ బ్రహ్మవిద్య దేవతలచే గీర్తింపబడుచున్నదో ఆబ్రహ్మవిద్యయే దేవకియనియు; 'నందః పరమానందః యశోదా ముక్తిగేహినీ' పరమానందము నందుడనియు, ముక్తికాంతయే యశోద అనియు, 'కృష్ణో బ్రహ్మైవ శాశ్వతం' కృష్ణుడు సాక్షాత్ నిత్య నిర్వికార నిరవధిక పరబ్రహ్మస్వరూపమనియు కృష్ణోపనిషత్తు వర్ణించినది. అందుచేతనే 'చిదానందేవ కృష్ణేన' అని చిదానంద స్వరూపునిగా కృష్ణునిగూర్చి పలికినది వరాహపురాణము. పై విధముగనున్న శ్రీకృష్ణ పరమాత్మ ముఖతః బహిర్గతమైన 'గీతామృతం మహత్' జననమరణముల నశింపజేయు గీతామృతమును ఉపనిషత్తులను గోవులనుండి పిండి, గోపాలకుడై, ఆ ఉపనిషత్సారమును 'సుధీః' మంచి బుద్ధిగలవారికి అందించిన పురుషోత్తముడు శ్రీకృష్ణ భగవానుడు. 'సంసారసాగరం ఘోరం తర్తుమిచ్ఛతి యో నరః' కేవల బుద్ధిప్రధానముగాక ఘోరమైన సంసారసాగరమును దరించు కోరికగల ముముక్షువులే గీతామృతపానము గావింపగల అర్హులనుగా నిరూపించినది యీ శ్లోకరాజము. అట్టివాడు 'శిష్యస్తేహం' నీకు శిష్యుడను అని శిష్యభావమును, 'న కాంక్షే విజయం కృష్ణ......' అని వైరాగ్యమును, ధర్మే నష్టే' అని ధర్మమునందు నిష్ఠయును, 'అహో బత మహత్పాపం...' అయ్యో! ఇంత పాపము చేయవలసి వచ్చినదే అని వివేకమును, 'విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః' చేత

పరిశీలించుట జరిగెను. 1939లో భోజపత్రములపై లిఖితమైన 745 శ్లోకముల భగవద్గీతను చూచెను. తనకృషి ఫలించినందులకు ఆయన ఉప్పొంగి, జాగ్రత్తగా వాని పరిశీలించి, తృప్తిపొంది, 1941 సంవత్సరమున ప్రథమముగ నచ్చు వేయించెను. 1941 నుండి 1952 లోగా 4 ముద్రణముల పొందిన యీ ప్రాచీనగీత, మరల 1953 లో పాఠాంతరములతో పంచమ ముద్రణము నందుకున్నది. భారతము లెక్కకు సరిగా శ్లోకములు సరిపోవుటచే నిది 'ప్రాచీన భగవద్గీత' అయినది. గోండాల్ రసశాలవారి అనుమతితో నీ గీత మా శ్రీ అనుభవానంద గ్రంథమాలద్వారా 1962 లో 'ప్రాచీన భగవద్గీత' అను పేరుతో ముద్రితమైనది. అనేకమంది పండితులు దీనిని చూచుట జరిగినది. మరల యీ సంవత్సరము ద్వితీయ ముద్రణము జరిగినందులకు ఆనందము. అసలు యీ ప్రాచీన భగవద్గీతను, దృఢ దీక్షతో కృషిగావించి, మనకు అందించినవారు శ్రీచరణతీర్థులే కాని వేరెవరు కారని శ్రీ అనుభవానంద స్వామివారు ఉపోద్ఘాతములో విస్పష్టముగా వ్రాసియుండిరి. చూచెదరుగాక!

శ్రీ అనుభవానంద స్వాములవారు ఆంధ్రదేశమున సుప్రసిద్ధ వ్యక్తి, శ్రీరామకృష్ణ పరమహంస దేవుని అనుయాయులు, మద్గురు వరేణ్యులు. శ్రీ స్వామివారు, గుంటూరు జిల్లా బాపట్ల, విశాఖపట్నం జిల్లా భీమునిపట్టణములలో శ్రీరామకృష్ణాశ్రమములను సంస్థాపించినారు. ఆశ్రమద్వయము ప్రశాంతముగా, సాధకులకనుకూలములై యున్నవి. మరియు 1952 లో శ్రీ అనుభవానంద గ్రంథమాలను కూడా స్థాపించి, అనేక అమూల్య రచనలను గావించి అచ్చు వేయించియుండిరి. అందు సిద్ధాంతపరమై, మనప్రాచీన భారతీయాధ్యాత్మిక జ్ఞానమును, ఆధునిక భౌతికవిజ్ఞాన సమన్వయము గావించిన 'సర్వ

సిద్ధాంత సౌరభము' చాల ముఖ్య గ్రంథము. ఇది 10 సంపుటము లుగా వెలువడుచున్నది. ఇక సాధకులకు యథార్థసాధన విషయముల బుష్కలముగా నందించు గ్రంథము 'సాధన రహస్యము'. ఇది సరళ వ్యావహారిక భాషలో రచింపబడినది. సాధకుల కల్పతరువు. ఈ గ్రంథములన్నియు దేశవిదేశీయ భాషలలోనికి అనువదింపబడి ప్రచు రించబడనున్నవి. నేటికి 36 గ్రంథములు వివిధభాషలలో అచ్చు అయినవి. 'సాధన రహస్యము' 9 ముద్రణముల పొంద, మిగిలిన గ్రంథములు ఒక్కొక్కటి, 3, 4, 5, 6 ముద్రణముల పొందుట జరిగినది. ద్వితీయ ముద్రణము నందిన యీ 'ప్రాచీన భగవద్గీత' త్వరలో, నూతన శ్లోకముల సమన్వయస్వరూప వ్యాఖ్యానముతో తృతీయ ముద్రణము పొందుననియు, ముముక్షువులకు ఆనందమును కలిగించగలదని గాఢ విశ్వాసము.

ఇవిగాక, ప్రముఖ గాయనీగాయకులైన డాక్టరు. M. బాల మురళీకృష్ణ, పి. సుశీల మున్నగువారు పాడిన 'శ్రీరామకృష్ణ గాన సుధ', మరియు 'భారతీయ సంస్కృతి', 'భగవద్గీత', మొదలగు భక్తి ప్రబోధాత్మక ఉపన్యాసముల కేసెట్లుకూడా ధార్మిక ప్రచారము నకు తయారుచేయబడి, బహుళ ప్రచారమును పొందియున్నవి.

శ్రీఅనుభవానంద స్వాములవారు 1978 లో వైశాఖ పౌర్ణమి నాడు తమ భౌతిక శరీరమును వదలిరి. వారి ఆశీర్వాదబలముచే నేటి కిని మా గ్రంథమాల అనేక నూతన గ్రంథములకూడా ప్రచురించి నది. ఇకముందుకూడా యిదేవిధముగా ఉత్తమ గ్రంథముల నందిం చగలదని మా గాఢవిశ్వాసము.

మాతాజీ త్యాగీశానంద

భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞాన సర్వస్వము

The Vision and Voice of Indian Philosaphy

చింతింపకుము సోదరా ! భయమొందకుము !!

అనాదికాలగత భారతీయాధ్యాత్మిక విజ్ఞానవైభవము నొకపరి దిలకింపుము ! ఆ యమూల్య సుధా స్రవంతి, నీ శరీర రక్తనాళములందు అంతర్గతమని గ్రహింపుము! నీ నిజస్వరూపమును గుర్తించి, నీ ప్రశాంత ఆధ్యాత్మికచంద్రికల నీ కల్లోలిత ప్రపంచముపై బ్రసరింపజేయుము!

అ ను భ వ స్వ రూ పు లు


శ్రీ అ ను భ వా నం ద స్వా మి కృ త

స ర్వ సి ద్ధాం త సౌ ర భ ము

భారతపుత్రా ! లేవోయి ! అని మేల్కొలుపును!

[12 సంపుటములలో] (సుమారు 4.000 పుటలలో)

1. సాంఖ్య, యోగములు 2. వైశేషిక, (Atomic Theory), న్యాయములు 3. మీమాంస, వేదాంతములు 4. శ్రీ శంకరపూర్వాద్వైతము, 5. శ్రీ శంకరాద్వైతము 6. శ్రీ శంకరానంతరాద్వైతము 7. విశిష్టాద్వైతము 8. వైష్ణవము 9. శైవము 10. శాక్తేయము 11. బౌద్ధము (అచ్చులో) 12. సర్వ సిద్ధాంత సౌరభ సారము (అచ్చులో) (సౌరభముపై వివరణాత్మక గ్రంథము)



ప్రాచీన భగవద్ గీత

ఉపోద్ఘాతము

గీతా ప్రశస్తి

గీతార్థశ్రవణాసక్తో మహాపాపయుతోపి వా ।
వైకుంఠం సమవాప్నోతి విష్ణునా సహ మోదతే ॥

శ్రీభగవద్గీతా తాత్పర్య శ్రవణాభిలాషగలవాడు మహా పాపాత్ముడై యున్నను, వైకుంఠమును బొంది అందు శ్రీమహావిష్ణువుతో సహ ఆనందించును. అంతియగాక నట్టివాడు సశరీరుడై యుండు కాలమున 'జీవన్ముక్తస్స విజ్ఞేయః' జీవన్ముక్తుడుగ బరిగణింపబడును. వాడు, నిస్సంశయముగ నిర్ధూతకల్మషుడై విరాజిల్లువాడగుటయే యిందులకు గారణము.

శాస్త్రముల ననేక గ్రంథభాగములు గీతా నామమును ధరించి, శివగీత, దేవగీత, గణేశగీత, రామగీత, భ్రమరగీత, ఉద్ధవగీత, ఉత్తర గీతాదిక రూపముల వ్యాపించియున్నను, వాని నన్నింటి నధిగమించు కీర్తికాంతి ప్రకాశవంతమై, సుప్రశస్తమై, పూర్వోక్తరీతి నభ్యాసరతులకు సుఖశాంతుల బ్రసాదించు సర్వశక్తిమయి యీ గీతయందు బ్రత్యేకత ఏమి? సర్వవేదమయుడు హరి; సర్వ తీర్థస్వరూపము గంగావాహిని; సర్వధర్మసంపూర్ణము మనుధర్మశాస్త్రము; అటులే సర్వశాస్త్రమయము శ్రీగీతాశాస్త్రము. పైవాని సమానస్థానమున అసాధారణపూజ్యస్థానము నీ గ్రంథము అధిష్టించుటయందు విశేషమేమి? సర్వేతరములు సామాన్య 'గీతా' పదముచే వ్యవహరింపబడుచుండ నియ్యది అద్వితీ

యము 'భగవద్గీతా' వ్యవహారము నొంది ప్రఖ్యాతి గాంచుటలో రహస్యమేమి ?

భగవద్గీత ప్రత్యేకత

ఉపనిషచ్ఛాస్త్రముల శాసింపబడినట్లు 'శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం' శాస్త్రజ్ఞాన బ్రహ్మజ్ఞానములు నాబడు పరోక్షాపరోక్షజ్ఞానవిభూషణాలంకృతిచే అజ్ఞానాంధవిచ్ఛేదనాశక్తిసంపన్నుడైన గురుపుంగవుడై, మరియు 'ఏకో దేవో దేవకీపుత్ర ఏవ' యనునట్లు దేవదేవేశ్వరుడైన శ్రీకృష్ణ పరమాత్మయే యీ గీతాశాస్త్ర మహోపదేష్ట యగుటయిందలి మాహాత్మ్యము. అంతియగాక సర్వవిధ దైవీగుణసముపేతుడై సన్నిహితుడై, సదా అనుచరుడై, సమర్థుడై యుండియు యుద్ధరంగమున నాహూతి కాబోవు ఆచార్య పితర పుత్ర పితామహాది సర్వవిధ బంధుకోటిని దిలకించి, నెల్లర స్వజనదృష్టి గాంచి, సర్వమారణ తంత్రమైన యుద్ధమును యోచించి, కృపయావిష్టచిత్తమున, స్పందిత హృదయమున, బశ్చాత్తప్త మానసమున, సర్వశస్త్రాస్త్రత్యాగము గావించి, యుద్ధమునకురుకుటయా, విరమించుటయా యను సంశయాగ్నిబడి, తన్నివారణమునకు, గర్తవ్యశాసనమునకు సంపూర్తిగ శ్రీకృష్ణ శరణాగతి నొంది 'శిష్యస్తేహం శాధి మాం త్వాం ప్రపన్నం' అనుచు బరమాత్మని బాదాక్రాంతుడైన అర్జునుడిచట శిష్యస్థానము నలంకరించి యుండుటయు మహత్తర విశేషము. పూర్వోత్తరచారిత్రమున, ఉద్ధవ అక్రూర పార్థాదులకు శ్రీకృష్ణుడు అనేక పారమార్థిక విషయముల బోధించియున్నను, యీ సందర్భమున గురుశిష్యులు పరిస్థితుల ననుసరించి, తమ సంపూర్ణాధికారముల నభివ్యక్తము గావించి,

'చిదానందేన కృష్ణేన ప్రోక్తా స్వముఖతోర్జునం। వేదత్రయీ పరానందా తత్త్వార్థజ్ఞానసంయుతా॥' గీతాశాస్త్రము వేదత్రయసారము, ఆది తత్త్వార్థజ్ఞానసంయుతము. సచ్చిదానందరూపుడైన శ్రీకృష్ణ పరమాత్మయే దీని అర్జునునకు స్వయముగ బోధించెను అని కీర్తి నార్జించినది. సందర్భమునననుసరించి శ్రీకృష్ణుడు తన నిజతత్త్వమున ప్రకాశించి, పరమార్థమును బోధించి, నిజ స్వరూపమునుగూడ అర్జుననిచే దర్శింపజేసిన అపూర్వ స్థితులకు నెగసిపోవుటచే నిది అనుపమానమై, భగవద్గీతా అను ప్రత్యేక నామ వ్యవహారమును గడించెను.

అందుచేత 'సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః। పార్థో వత్సస్సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్॥' అని సర్వ ఉపనిషచ్ఛాస్త్రసారము గీతగ ప్రఖ్యాతమై, సర్వశాస్త్రమయముగా బరిగణింపబడుచు, 'ఏకం శాస్త్రం దేవకీపుత్ర గీతం' అనియు గీర్తింపబడుచున్నది. గీతా పఠన మాహాత్మ్యమున సర్వపాపపరీహారము కలుగును. అచట సర్వతీర్థములు వెలుగొందును. సకల మహాత్ములకాకరమై, సర్వదేవతా నివాసమై, సర్వముముక్షుజన ఉపాసనా మహామంత్రమై యీ భగవద్గీతాశాస్త్రము ప్రకాశించుట అందుచే సహజమేగదా !

గీతా సందర్భము – ఔచిత్యము

కురుపాండవ రాజ్యపాలన సందర్భమున గలిగిన అభిప్రాయ భేదముల ననుసరించి చెలరేగిన మహాయుద్ధమునకు బూర్వము సర్వసైన్య సన్నాహము సంపూర్తి గాంచి, సైన్యములు ముఖాముఖి నెదుర్కొనున్న ముహూర్తమునకు బూర్వము, పాండవ సైన్యమునకు

ప్రముఖుడైన అర్జునుడు, శ్రీకృష్ణ సారథ్యమహాభాగ్యము సంప్రాప్తింప ఉభయ సైన్యములమధ్య నిలిచి, యిరుప్రక్కల నవలోకించి, చింతించి, హృదయము ద్రవింప రణరంగమునుండి విరమించుటకు ద్యమింపగోరి శ్రీకృష్ణునర్థింప నీ గీతాశాస్త్రము ఉద్భవించెను. సందర్భము యుద్ధము, కాని ప్రసంగము పారమార్థికమిశ్రిత వ్యవహారము. గురుశిష్యులిరువురు సర్వశాస్త్ర పారంగతులు, ఉపాసకులు, అనుభవశీలురు. శ్రీకృష్ణుడు చిన్ననాటనుండి అజేయ పారమార్థిక సంపన్నత ప్రవర్ధమానుడై, అడుగడుగునకు దన నిజస్వరూపవిస్మృతిలేని స్థితి విరాజిల్లుచుండుటచే సమయము ననుసరించి దన నిజ వ్యక్తిత్వ ప్రదర్శనము జరుగుచుండెను. అటులనే యిచటగూడ శ్రీకృష్ణుని సంపూర్ణ పారమార్థిక సహజ స్వరూపము అభివ్యక్తమై, అంతర్గత ఆధ్యాత్మికతత్త్వజ్ఞాన ప్రవాహము ప్రళయరూపము దాల్చి, వెల్లువికి అర్జునుని ముంచెత్తినది. అవసరము ననుసరించి కాలనిర్ణయము అనావశ్యకముగదా! సత్ఫలితమే ప్రధానముగాని కాలమెంతైననేమి? అట్టి క్లిష్టత్వమునుండి శ్రీకృష్ణార్జునులు బయటబడినపిమ్మటగదా యుద్ధప్రారంభము! అందుచే నిరువురికీ ముఖ్యమై, హృద్యమునైన పారమార్థిక తత్త్వవిచారణమూలమున వ్యావహారిక క్లిష్టత్వము పటాపంచలై సర్వసామాన్యమునకు, విధినిర్వహణాసంస్థితికి సానుకూల్యమేర్పడినది. ఈవిధముగ నీ గీతాశాస్త్రము పారమార్థిక వ్యావహారికముల సన్నిహితమొనరించి, పారమార్థిక దృష్టితో వ్యావహారిక జీవన నిర్వహణమును బోధించి, సర్వవ్యవహారములకంతర్గత పారమార్థికానుభూతికి విశాలావకాశము నొసంగుచున్నది. అందునుగూడ నీ శాస్త్రము అపూర్వమే యగుచున్నది.

మహాభారత తాత్పర్యము

గీతాశాస్త్రమాహాత్మ్యమును గ్రహించి 'అచతుర్వదనో బ్రహ్మా ద్విబాహురపరో హరిః అఫాలలోచనో శంభుః భగవాన్ బాదరాయణః॥' చతుర్ముఖములు లేకున్నను బ్రహ్మదేవుడును, బాహుద్వయము మాత్రము గలిగియున్నను విష్ణువును, త్రినేత్రము లేకున్నను పరమశివుడైయున్న వ్యాసభగవానుడు పంచమ వేదము నా కీర్తిగాంచిన శ్రీమద్ మహాభారత కావ్యరచనము నొక లక్ష శ్లోకసంఖ్యాపరిమితి నిర్మించుచు, అష్టాదశ పర్వములతో భీష్మపర్వ ప్రారంభమున నిరువదియైదునుండి నలుపదిరెండు అధ్యాయములవరకు నీ భగవద్గీతా శాస్త్రమునకు ప్రముఖ స్థానము నొసంగి, అష్టాదశాధ్యాయినిగ రూపొందించి చేర్చియున్నాడు. యుద్ధప్రారంభమునకు బూర్వము భగవద్గీతాశాస్త్రమును, మహాభారత యుద్ధానంతరము భీష్మముఖనిపాత సర్వధర్మోపదేశ సంపూర్ణశాంతి పర్వమును బొడిగి, సంపూర్ణమహాభారతతాత్పర్యము లౌకికముగాక ధార్మిక, పారమార్థిక జీవనవికాసమే యని వ్యాస భట్టారకుడు నిర్ణయించియున్నాడు. అదియే మహాభారత జాతి హృదయమనియు నాతని నిశ్చయము.

గీతా – శ్రీ శంకరులు

ఉద్భవించినదాది నీ గీతాశాస్త్రము కాలవాహినిబడి పరుగిడుచు, నెట్టి రూపాంతరముల నొందెనో అనూహ్యము. చరితాకథన విదూరము. కాని క్రీ. పూ. 509 వ సంవత్సరమున జనించి, అపర శివస్వరూపుడై, సర్వజ్ఞుడై, సర్వభారతసంస్కృతీ వాతావరణమును జాజ్వల్యమానముగ ప్రకాశింపజేసిన శ్రీ శంకరాచార్యులు వైదిక ధర్మమున నుపనిషత్ప్రతిపాదిత పరబ్రహ్మతత్త్వ విచారణమునకై

సర్వశాస్త్ర గవేషణము గావించి, సర్వోపనిషన్మథనము నొనరించి, తత్సిద్ధాంత ప్రచారమునకై గడంగెను. ఉపనిషత్తుల సిద్ధాంత ప్రతిపాదనమున నందందు గోచరించు సంశయ నివారణార్థమై పూర్వమే శ్రీ బాదరాయణవ్యాసునిచే నిర్మింపబడిన వేదాంతసూత్రములంగూడ స్వీకరించెను. అంత సర్వసామాన్య ప్రజానీకమునకందుబాటుగ, సిద్ధాంత ప్రవచనమునకనుకూల గ్రంథముగ మహాభారతాంతర్గత గీతాశాస్త్రమునుగూడ శ్రీ శంకరులు స్వీకరించిరి. అనగా స్వీయ అద్వైతసిద్ధాంత ప్రచారమునకు శ్రుతి, యుక్తి అనుభవములావశ్యకములగుటచే, శ్రుతిబద్ధముగ నుపనిషత్తులను, యుక్తి సమ్మతముగ బ్రహ్మసూత్రములను, అనుభవయుక్తముగ గీతాశాస్త్రమును గైకొని, వీనికి 'ప్రస్థానత్రయ' మని నామకరణమొసంగి, వానికి అజేయ భాష్యముల రచించి వివరించియుండెను. అతఃపూర్వమే యీ గ్రంథములు ప్రఖ్యాతములై, భారతీయ సాంఘిక వాతావరణమున నిండి, వ్యాప్తి సంపాదించి, వివరణ గ్రంథముల బొందియున్నను, సర్వజ్ఞుడై సర్వశక్తిస్వరూపుడైన శ్రీ శంకరభగవత్పాదాచార్యకృత భాష్యములు భానుకోటిప్రకాశభూయిష్ఠములగుటచే, పూర్వ గ్రంథములు నక్షత్రములవలె నదృశ్యములయ్యెను. కావున నాటినుండి శ్రీశంకరాచార్య కృతములే ప్రామాణికములై, కాలాంతర రచయితల కాధారములై వెలుగొందినవి. ఈవిధముగ శ్రీ శంకరానంతర భాష్యకర్తలైన శ్రీ రామానుజ మధ్వాది అసంఖ్యాక ఆచార్యులేమి, పండితులేమి శ్రీ శంకర గ్రంథముల నాధారముగ స్వీకరించి, స్వస్వమతానుసారముగ భాష్యముల లిఖించియుండిరి. అటుల శ్రీ శంకరభగవత్పాదునితో నీ శాస్త్రముల రూపములుగూడ నొక స్థిరత్వమునొంది

నేటివరకు ప్రత్యక్షమగుట విస్పష్టము. అంతకు బూర్వముగం లిఖిత గ్రంథపాఠములు, తమ పాఠాంతర విభేదములతో, శ్రీశంకర హస్త స్పర్శచే ప్రఖ్యాతమై, దేశవ్యాప్తమై యొప్పారిన సోదర గ్రంథములకు నెదురు నిలువజాలక, ఆశ్రమ మఠ గ్రంథాలయ ప్రాచీన లిఖిత గ్రంథముల మధ్య మరుగు పడిపోయినవి. అందాశ్చర్యమావంతయును లేదు. మరియు నందు దురుద్దేశ్యముల నెవరియందు నాపాదింప జేయుటయు నసమంజసము. సువిశాల భరతఖండమున, అసంఖ్యాక భాషాసందోహముల మధ్య, వివిధరూప అక్షరలిపుల విభేదముల యిరుకున, అనేక అక్షరజ్ఞానశూన్య లేఖకుల హస్తముల నీ ప్రాచీన లిఖిత గ్రంథసంచయమెట్టి కష్టష్టానిరముల ననుభవించి, ఎవ్విధ రూపాంతర పాఠాంతరముల దాల్చెనో ఎవరికెరుక !

గీతా –745 శ్లోకములు

ఇతర గ్రంథముల గాథలెట్లున్నను భగవద్గీతా చారిత్రమున నొక క్లిష్టత్వమేర్పడినది. మహాభారత గ్రంథమున, భీష్మపర్వమున 42వ అధ్యాయములో భగవద్గీతా పాఠమును బూర్తి చేసి, 43వ అధ్యాయ ప్రారంభమున శ్రీ వ్యాసభగవానుడు ఒక శ్లోకమునుంచెను. భగవద్గీతా శాస్త్రమున ప్రస్తాపితమైన వ్యక్తుల సూచించి, వారి వారి ముఖముల నెన్ని శ్లోకములు వచింపబడినవియో అందుల్లేఖింపబడినవి. "షట్శతాని సవింశాని శ్లోకానాం ప్రాహ కేశవః। అర్జునః సప్త పంచాశత్ సప్తషష్టిం చ సంజయః। ధృతరాష్ట్రః శ్లోకమేకం గీతాయా మానముచ్యతే॥" శ్రీకృష్ణుడు 620 శ్లోకముల వచింప, అర్జునుడు 57, సంజయుడు 67, ధృతరాష్ట్రుడు ఒక శ్లోకమును పలికియున్నారు.

ఇదియే గీత యొక్క పరిమాణము. అనగా మొత్తమునకు 745 శ్లోకములు గీతా మానముగ నిందు స్పష్టము. కాని ప్రస్తుతము ప్రచారమువనున్న గీతాగ్రంథమున శ్రీకృష్ణునకు అన్వయించుచు 575 శ్లోకములును, అర్జునునకు84, సంజయునకు 40, దృతరాష్ట్రునకు 1 శ్లోకము గలిగి మొత్తమునకు 700 శ్లోకములుమాత్రము గలవు. అనగా శ్రీకృష్ణునకు ప్రస్తుత గీతలో 45 శ్లోకములు తగ్గగ, అర్జునునకు 27 అధికమును, సంజయునకు 27 లోపించుటయు జరిగినది. ప్రస్తుత గీతలో అర్జునునకన్వయించుచున్న శ్లోకములలో 27 సంజయునకు ప్రాచీనగీత అన్వయించియున్నది. శ్రీకృష్ణునకు 45 నూత్న శ్లోకముల జూపించియున్నది.

ష్రాడర్ పండితుని కృషి

భగవద్గీతాస్వరూపపరిమాణ నిర్ణయమున నింత కలవరములను బండితలోకమున గలుగజేసిన యీ మహాభారత శ్లోకమును అదయారు గ్రంథాలయాధికారిగ గొంతకాలముండియున్న Dr. F.O. Schrader డాక్టరు ష్రాడర్ పండితుడు జర్మనీదేశములో కీల్ విశ్వవిద్యాలయాధ్యాపకుడై యుండి, భారతీయ సంస్కృతశాస్త్ర గవేషణార్థము భారతమున గొంతకాలముండి, యీ శ్లోకమును దిలకించి, ప్రస్తుత గీతాశాస్త్రమున లోపించిన 45 శ్లోకములకై అన్వేషణమునకు గడంగెను. శ్రీశంకరాది వ్యాఖ్యాతలు పూర్వమే యీ శ్లోకము నవలోకించి యున్నను, వారి దృష్టి చారిత్రాత్మకముగాక స్వకీయ తత్త్వసిద్ధాంత ప్రతిష్ఠాపనాపరమగుటచే దమకు లభించిన గీతాస్వరూపము అందుల కుపయుక్తమై యుండుటయు, నందుచే లోపించిన 45 శ్లోకములు

లేకున్నను దమకెట్టి యపహారము వాటిల్లమిచే వారు గీతా పరిమాణము విషయమున తూష్ణీభావము వహించియుండిరని తోచును. అంత నా జర్మను పండితుడు ఆ 45 శ్లోకములంకై యన్వేషించెను. నిర్ణయ సాగర ముద్రణాలయమువారిచే బ్రచురింపబడిన గీతార్థసంగ్రహమును అతడు చూచి, అది 745 శ్లోకములతో నుండి, గీతాగ్రంథము నను సరించి లిఖింపబడినట్లు ప్రథమతః నతడు తీర్మానించెను. అదియు గాశ్మీర సాంప్రదాయక పాఠముగ నాతని నిర్ణయము. అంతటితో నూరకుండక నా పండితుడు బ్రిటిషు మ్యూజియములో నున్న ఆ గీతాగ్రంథ మూలమును గ్రహించి, కాశ్మీరదేశీయుడైన అభినవగుప్త యొక్క గీతా వ్యాఖ్యానము ఆ గీతాపాఠముపై నాధారము అనియు నిశ్చయించెను. గీతాశాస్త్రముపై సర్వతోభద్రుని వ్యాఖ్యనుగూడ నాతడు సంపాదించి, రోమను లిపిలో నా ఓటో ష్రాడర్ ఆచార్యుడు కాశ్మీర సాంప్రదాయిక గీతాశాస్త్రమును బ్రకటించెను. ఈ ప్రచుర ణము పండితలోకమున చైతన్యమును రేకెత్తించి వివిధరూప గవేషణాయత్నమునకు నాంది బాడియుండెను.

కాశ్మీర గీతాపాఠములు

ప్రాచీనగీతా ప్రచురణకర్తయైన రసేశ్వరాచార్య, శ్రీచరణ తీర్థుల అభిప్రాయమున ముఖ్యముగ నైదు గీతాపాఠములు 745 శ్లోకముల గీతాగ్రంథమును సూచించుచున్నవి. (1) శ్రీ మహేశ్వరా చార్య రజనక అభినవగుప్తాచార్యుని కాశ్మీరసాంప్రదాయిక 'గీతార్థ సంగ్రహము' 1934సం॥ ప్రకటితము. (2) ఆచార్య ఓటో ష్రాడరు

పండితుడు 1912 వ సంవత్సరమున రోమను లిపిలో ప్రకటించిన గీతాశాస్త్రము. (3) భాండార్కర్ ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్‌నుండి, కాశ్మీరసంప్రదాయము ననుసరించి శ్రీ తద్పత్రికార్ మహాశయునిచే ప్రకటింపబడిన గీత. (4) సుమారు 1956 వ సంవత్సర ప్రాంత ముల కలకత్తా నగరమున శ్రీ శంకర, ఆనందగిరి, శ్రీధరుల భాష్య ములతో ప్రకటింపబడిన గీతాగ్రంథము. (5) సర్వతోభద్రమని వ్యాఖ్యానముతో 1939 వ సంవత్సరమున ఆనందాశ్రమ ముద్రణా లయము ప్రకటించిన గ్రంథము. అభినవగుప్తాచార్యుని భాష్యముతో శ్రీనగరమున ప్రచురింపబడిన కాశ్మీరసాంప్రదాయిక గీతాగ్రంథము చాల ముఖ్యమని శ్రీచరణతీర్థుని తాత్పర్యము.

అరబ్బీ, పార్సీ అనువాదములు

అంతియగాక పదునొకండవ శతాబ్దమునకు జెందిన ఆల్బరూని అను పండితుడు తన **'Al Beruni in India'** 'హిందూదేశమున ఆల్బరూని' అను అరబ్బీ గ్రంథమున గీతా ప్రమాణముల నెక్కు గై కొనియుండి, గీతా గ్రంథమున 745 శ్లోకములు గలవని వ్రాసె నట. మహమ్మదీయ నవాబులపాలన కాలమునగూడ నీ గీతాశాస్త్రము అరబ్బీ, పర్షియా భాషలలోనికి అనువాదముల బొందెను. అందు **Abul Fazl** అబుల్ ఫజల్ అను పండితుడు చక్రవర్తి ఆన నను సరించి గీతాశాస్త్రము ననువదించెను. అందు 745 శ్లోకములు గలవు. మరియు నతని సోదరుడు **Faizi** ఫైజికూడ నొక అనువాద మును పద్యరూపమున గావించెనట. పర్షియా భాషలో **Shah Ali**

Dastager షా అలీ దస్తగిర్ అను పండితుడుగూడ గీతా అను వాదమును పద్యరూపమున గావించెను. యిందుగూడ అధిక శ్లోకములు గోచరము. అబుల్ ఫజల్ తన గీతా అనువాద సమాప్తమున గీతా శ్లోకసంఖ్యను దెలుపుచు, శ్రీకృష్ణునకు 605, అర్జునునకు 57, సంజయునకు 67, ధృతరాష్ట్రునకు 16 శ్లోకములనియు వాకొనెను. ఇవి మొత్తమునకు 745 శ్లోకములగుచున్నవి.

ఈవిధముగ గీతాపాఠములు 745 శ్లోకములతో ప్రచారమున గాననగును. పై పాఠములన్నియు నధికముగ కాశ్మీరపాఠము ననుస రించియున్నట్లు దోచును. శ్రీశంకరునకు లభించిన గీతాపాఠము దక్షిణాపథమున లభించియుండునేమో! అనగా కాశ్మీరపాఠము ప్రాచీ నత్వమును గోల్పోవక, యథాపూర్వస్థితి నుండ నన్యపాఠము దేశ మున ననేక రూపాంతరముల నొంది, శ్రీశంకరుమూలమున నొక ప్రసిద్ధరూపము దాల్చియుండునేమో అనియు దోచును.

అయినను పూర్తిపాఠముకొరకు పండితలోకమున 1912 ఓటో ష్రాడర్ పండితుని 'గీతార్థ సంగ్రహ' ప్రచురణముతో అన్వేషణము ప్రారంభమయ్యెను. అభినవగుప్తుని 'గీతార్థ సంగ్ర హము' అసంపూర్ణము, క్లుప్తమునై గీతాశ్లోకముల బూర్తిగ నొసంగ దయ్యెను. అటులే అల్బరూని గ్రంథము గీతాశ్లోకముల సూచించును గాని గీతాపాఠముల దెలుపదు. అన్యములు గీతాశ్లోకపాఠములులేని అనువాద గ్రంథములు. అందుచే పై గ్రంథములెల్ల గీతాశాస్త్రమున 745 శ్లోకములు మహాభారతము ననుసరించియున్నట్లు తెలుపు చున్నవిగాని శ్లోకముల నొసంగజాలనివయ్యెను.

వ్యాసశ్లోకము ప్రక్షిప్తమా?

కాని కొందరు పండితులు గీతా శ్లోకసంఖ్యను వచించుచున్న మహాభారత శ్లోక యథార్థ్యమునే శంకించి, దాని ప్రక్షిప్తమని వాకొనిరి. 745 శ్లోకములు గల గీతా గ్రంథమే లభింపకున్నచో నా వాదము సత్యమనిపించునుగాని, అట్టి గీతాపాఠములు లభింప నా వాదము అసమంజసము. అట్లైనచో గీతాశాస్త్రమున ద్వితీయాధ్యాయమే సత్యమున గీతయనియు శేషగ్రంథమంతయు ప్రక్షిప్తమే యనువారును గలరు. అటులే గీతాగ్రంథమంతయు మహాభారతమున ప్రక్షిప్తమనువారును గలరు. మరియు శ్రీ కృష్ణావతార చారిత్రకత్వమునుగూడ శంకించి కల్పితమను విమర్శాగ్రేసరులును లేకపోలేదు. అందుచే ప్రఖ్యాతముగనున్న ప్రస్తుత గీతాపాఠమునకన్యముగ నున్నదనుకారణమున నా శ్లోకమును ప్రక్షిప్తమని వాదించుట అసమంజసము. ప్రక్షిప్తముగ నా శ్లోకమును మహాభారతమున నిరికించువారి తాత్పర్యముగాని ప్రబల ప్రయోజనముగాని ఏమాత్రము కానుపింపదు. కాన నా శ్లోకము గీతాధ్యాయములగాక 43 వ అధ్యాయమున నుండుటచే రూపాంతరమునొందక నటులే యుండియుండవచ్చును. కాని ముఖ్యగ్రంథమై, మహాభారతమున భీష్మపర్వము 22 నుండి 42 అధ్యాయములవరకు వ్యాపించియున్న యీ గీతాశాస్త్రము, విషయప్రాధాన్యము ననుసరించియు, శ్రీకృష్ణ భక్తి దేశమున నధిక ప్రాముఖ్యతను గడించి వ్యాపించుకొలది ఎల్లర దృష్టుల నాకర్షించి, అసంఖ్యాక హస్తముల జారి రూపాంతరముల బొందియుండవచ్చునను సముచితము.

శుద్ధ ధర్మ మండలి గీత

పూర్వము వివరింపబడిన కాశ్మీర గీతాపాఠము అటులుండ, మద్రాసు నగరమున శుద్ధ ధర్మ మండలి అను సంఘమువారు 1917 వ సంవత్సరమున 745 శ్లోకముల గీత నొకదాని ప్రచురించిరి. మండలివారికి యీ గ్రంథపాఠము అతి ప్రాచీన లిఖిత గ్రంథముగ లభించినదనియు, నద్దాని వ్యాఖ్యాతయైన హంసయోగి 15వ శతాబ్దమువాడనియు వారు వాకొనిరి. కాని యీ గీతాపాఠము సంపూర్ణముగ నపూర్వము అనిపించును. ఇది అష్టాదశాధ్యాయిని అని ప్రసిద్ధమైన గీత, ఇరువదియారు అధ్యాయములచే నలంకృతము, గాయత్రీ మంత్రాక్షరములు 24 యై, 6 అక్షరములతో 4 భాగములుగ నున్నవనియు, నందుచే నీ గీతాశాస్త్రముగూడ 24 అధ్యాయములతో రాజిల్లి, అందు ఆరు ఆరు అధ్యాయములతో భాగచతుష్టయము గలదనియు, నిదియే సాంఖ్యసిద్ధాంతము ననుసరించి చతుర్వింశతి తత్వములుగాన గీతయు నిరువదినాలుగు అధ్యాయముల నుండుట జరిగినదనియు మండలివారి వివరణము. వాల్మీకిమహర్షికృత రామాయణము గాయత్రీ మంత్రము ననుసరించియే 24 కాండములతో నుండుట స్పష్టముగాన, నిదియు 24 అధ్యాయముల గ్రంథముగ గీతను మండలివారు సమర్థించిరి. అందుచితనే మహాభారతము గూడ 24 వేల శ్లోకములతో నుండెనని ఆదిపర్వపాఠముగ వారి వాదము. ఈ 24 అధ్యాయములకు నుపోద్ఘాతముగ ప్రథమాధ్యాయమును, పర్యవసానముగ నిరువదియారవ అధ్యాయమును జేర్చి మండలికాదర్శపురుషుడైన హంసయోగి యీ గీతాగ్రంథమును రూపొందించెను.

అయినను యీ గీతాసంకలనమున గొన్ని దోషములున్నట్లు పండితులు తలంచిరి. ప్రస్తుతవ్యాప్తమై 700 శ్లోకములుగల్గు గీతాపాఠమునుండి 663 శ్లోకములుమాత్రము గ్రైకొనబడి, 37 శ్లోకములు త్రోసివేయబడినవి. 745 శ్లోకముల బూర్తిచేయుటకై 82 శ్లోకములు మహాభారతమున నన్నిపర్వములనుండి సేకరింపబడి గీతాపాఠమున నందందు జేర్చబడినవి. ప్రథమమైన గీతావతార నిరూపణాధ్యాయమున 54 శ్లోకములుండి, భీష్మపర్వమున 23 వ అధ్యాయమున గల దుర్గాస్తుతి యిందు జేర్చబడి, అర్జునుని ముఖతః పఠింపబడియున్నది. 2 నుండి 25 అధ్యాయములవరకు శ్రీకృష్ణుడే ప్రధానవక్తయై, ఒక్కొక్క అధ్యాయమున 24 శ్లోకముల నాతడు వచించును. 26 వ అధ్యాయము 78 శ్లోకముల గలిగి, అందు 31 శ్లోకములు శ్రీకృష్ణునికన్వయించును. ఈ గీతాపాఠమున అధ్యాయముల నామములు క్రిందివిధముగ నున్నవి. (1) గీతావతారనిరూపణ గీతా (2) నరనారాయణధర్మగీతా (3) అవతారగీతా (4) అధికార గీతా (5) శిక్షాగీతా (6) కారణగీతా (7) కైవల్యగీతా (8) స్వరూప గీతా (9) సాధనత్రయగీతా (10) మాయాగీతా (11) మోక్షగీతా (12) బ్రహ్మస్వరూపగీతా (13) బ్రహ్మవిభూతిగీతా (14) ప్రాణాయామగీతా (15) పరమాత్మగీతా (16) అక్షరగీతా (17) రాజ విద్యాగీతా (18) పరమహంసగీతా (19) సంన్యాసగీతా (20) ఆత్మగీతా (21) ప్రకృతిగీతా (22) కర్మగీతా (23) భక్తిగీతా (24) జ్ఞానగీతా (25) యోగగీతా (26) బ్రహ్మస్తుతి. మరియు నీ గీతాశాస్త్రమున నధ్యాయాంతమున 'ఇతి భగవద్గీతాయాం యోగ బ్రహ్మ విద్యాయాం......అధ్యాయః' అనియు పఠింపబడుచుండుట

విశేషము. ఈవిధమున ప్రఖ్యాత గీతాశాస్త్రమునకు శుద్ధధర్మమండలి వారి గీతాపాఠము అనేకవిధముల విభిన్నత్వమును ప్రదర్శించు చున్నది, అందుచే నీ గీతాపాఠము విమర్శకులసంస్తుతులబొందక ప్రఖ్యాతము గాకపోయినది. దీనికి ప్రాక్పాశ్చాత్యపండితులెవ్వరును హర్షింపరైరి.

జి. కె. శాస్త్రి కృషి

ప్రసిద్ధ గీతాశాస్త్రమున లుప్తమైన 45 శ్లోకముల నన్వేషించి సంపూర్ణ గీతాశాస్త్రమును దేశమునకర్పింప తీవ్ర కృషి గావించిన పండితులలో కథియవార్ రాష్ట్రమున, గోండాల్ నగర వాస్తవ్యుడైన రాజవైద్య జి, కె. శాస్త్రియనియు, శ్రీ చరణతీర్థులనియు ప్రఖ్యాతినొందిన మహాశయుడు ముఖ్యుడు. గోండాల్ నగరమున శ్రీ కేవలరామశాస్త్రి యీతని సంస్కృతాచార్యుడు. ఆ గురువర్యుని ఆధ్వరమున శాస్త్రముల పఠించి, శ్రీ చరణతీర్థులు అనేక మహాభారత ముద్రిత, లిఖిత గ్రంథముల బరిశీలించెను. అన్నింట గీతాశ్లోకసంఖ్య 745 గనే అతనికి గోచరించెను. అందుచే గీతాశ్లోకసంఖ్య 745 గనే విశ్వసించి, సంపూర్ణ గీతాపాఠమునకై యాతడన్వేషింప దొడంగెను. వారి రసశాల ఔషధాశ్రమమునగల సరస్వతీగ్రంథ. భాండారమునగల గీతా లిఖిత గ్రంథముల నన్నింటిని బరిశీలించెను. ఆభాండారమున సర్వశాస్త్రములకు జెందిన 17000 లిఖిత గ్రంథ ములు అనేక భాషలలో గలవు. అందు 155 గీతాశాస్త్రములుగూడ వ్రాతరూపమున గలవు. వానిలో గొన్నింట ననేక పాఠాంతరములు గోచరించెను. 1180 వ సంవత్సరము లిఖింపబడిన వ్రాతప్రతినందీ

1415 వ సంవత్సరమున మరల వ్రాసికొనబడిన యొక గీతా గ్రంథము అంచు కనుగొనబడెను. అందు 720 శ్లోకము లుండుట యేగాక, ప్రస్తుత గీత 200 పాఠాంతరములతో నుండుట గ్రహింప బడెను. చాలవరకు నిదియు గాశ్మీరపాఠము ననుసరించియున్నట్లు ఆ పండితుడు గ్రహించి, 1936 వ సంవత్సరమున, శ్లోకము, గుజరాతీ బాషలో తాత్పర్యవ్యాఖ్యానములతో నతడద్దాని బ్రచురించెను. 1937 వ సంవత్సరమున దాని అంగ్లానువాదమును 'చంద్రఘంటా' నామ వ్యాఖ్యానముతో మరల బ్రకటించెను.

ప్రాచీన గీత

కాని యిదియు నసంపూర్ణగీతయేగదా! ఇట్లుండ 1939 వ సంవత్సరమున వారణాసీపురమునుండి అరుదెంచిన వ్రాతగ్రంథముల కట్టలలో నొక గీతా లిఖితగ్రంథము అతడిదృష్టి నాకర్షించెను. అది 40 పుటల గలిగి భోజపత్రములపై వ్రాయబడియున్నది. అద్దాని చూచుటతో నాటికి 30 వత్సరముల దపస్సు ఫలించెగదా యని శ్రీచరణతీర్థుని ఆనందమునకు మేరలేదయ్యెను. దాని సాకల్యముగ బరిశీలించి, 1941 వ సంవత్సరమున అక్టోబరు మాసమున బ్రథమతః సంస్కృత ఉపోద్ఘాతముతో నతడు ప్రకటించియుండెను. 1953 వ సంవత్సరమునకు నాగ్రంథము ఆంగ్లబాషా పీఠికతోడను, పాఠాంతర వివరణములతోడను, అయిదవ ముద్రణమును బొందియున్నది.

ఈ ప్రాచీన గీతలో మహాభారత శ్లోకప్రకారము 745 శ్లోకములు పూర్తిగ నుండుటయు, నా శ్లోకములు సందర్భోచిత స్థానముల నుండుటయు, విశేషము. ఇందు ప్రస్తుత గీతకు విభిన్న

పాఠాంతరములు సుమారు 300 వరకునుండి తాత్పర్యభేదము లేక యున్నవి. శ్రీకృష్ణునికి 621, అర్జునునకు 65, సంజయునకు 68, ధృతరాష్ట్రునకు 1 శ్లోకమును గలవు. ఈ గీతలోగల అధిక శ్లోకములు పదింటిలో, శ్రీకృష్ణునకు 1, అర్జునునకు 8, సంజయునకు 1 యున్నవి. ఇవి మూడు పాదముల శ్లోకములు. ఇట్టి మూడు పాదములుగల శ్లోకములు మహాభారతమునను, పురాణములలోను, గలవని శ్రీచరణతీర్థుల వివరణము. పది శ్లోకములు విచ్ఛిన్న శ్లోకముల బూరించుటచే నేర్పడియుండుననియు నతని తాత్పర్యము. శ్రీకృష్ణార్జునుల సంవాదమును సంజయుడు ధృతరాష్ట్రునకు దెలుపుచున్నాడు గాన అర్జునునకన్వయించు ననేక శ్లోకములు యథార్థమున సంజయుడు వచించియున్నవి. శ్రీకృష్ణ సంజయులకు ఒక్కొక్క శ్లోకము మహాభారత శ్లోకమునకు మించియుండుటయందు విశేషమేమియును లేదు. మూడు పాదముల, నేకపాద శ్లోక గణనమున నా విభేదముత్పన్నము. అట్టి గణనము ననుసరించియే అర్జునునకు 57 శ్లోకములకు 65 చూపబడినవి. అందుచే సంజయ, అర్జునుల శ్లోకసంఖ్యలో దారతమ్యమగోచరమనియే తీర్మానము. శ్రీకృష్ణునకు బూర్తిగ 45 శ్లోకములు అధికమని స్పష్టము. ఈ శ్లోకములు ప్రస్తుత గీతా అసంపూర్ణత్వమును బూరించినవి. అందుచే నీ భోజపత్ర గీతాప్రతి మహాభారత వాక్యానుసారము గలదనియు, నదియే యథార్థమైన గీత యనియు దన గాఢ విశ్వాసముగ శ్రీచరణతీర్థులు వచించియున్నాడు.

ఈ ప్రాచీన గీతాప్రతిలో ప్రస్తుత గీతా శ్లోకములు స్వల్ప పాఠాంతరములతో నుండుటయు, నందును నా పాఠాంతరములు

(4)

అధికముగ కాశ్మీర ప్రతుల ననుసరించియుండుటయు గమనార్హము ఈ రెండు ప్రతుల గానరాని అధిక శ్లోకములంగూడ జూపి, యథార్థ గీతాస్వరూపమును మనకు యిందు గానబరచుట ముఖ్య విశేషము. అధిక శ్లోకములు, అధిక పాదములు నక్షత్ర చిహ్నముతో నీ ప్రాచీన గీతయందు ప్రత్యేకముగ సూచింపబడినవి. అట్టి సమగ్ర గీతా శాస్త్రము యింతకాలమునకు లభించుట అదృష్టము.

ఈ ప్రాచీన గీతాప్రతిలో నధ్యాయముల నామధేయములు ప్రస్తుత గీతాప్రతినున్నచందము గానము. కేవలము ప్రథమోధ్యాయః, ద్వితీయోధ్యాయః, అని మాత్రమే యున్నవి. మరియు ప్రస్తుత గీతా గ్రంథమున ప్రతి అధ్యాయాంతమున 'శ్రీ మద్భగద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే అర్జునవిషాద యోగో నామ ప్రదమోధ్యాయః' అనురీతి యిది యుపనిషత్తు అనియు బ్రహ్మవిద్యయు యోగశాస్త్రముగను స్పష్టపరుపబడుచుండును. ఇట్టి అధ్యాయాంతపాఠముగూడ ప్రాచీన గీతాప్రతిలో నభావము. అందుచే ప్రథమతః గీతాగ్రంథమున నధ్యాయ, నామధేయములు, యీ అధ్యాయాంత వచనములునులేక సామాన్యముగనుండి, కాలాంతరమున గ్రంథము బ్రహ్మవిద్యాశాస్త్రముగ ప్రఖ్యాతి నొంది, జిజ్ఞాసువుల, శాస్త్రజ్ఞుల దృష్టి నాకర్షింప, దాని ప్రాధాన్యతకనుగుణరీతి నివి కూర్పబడియుండునని తోచెడిని. 15 వ శతాబ్దమునకు జెందినదని వాకొనబడుచున్న ఒద్ధధర్మమండలివారి గీతాప్రతిలోగూడ ప్రత్యేకముగ నధ్యాయ నామములు గోచరము. అధ్యాయాంతముల నందు 'ఇతి శ్రీ మద్భగవద్గీతాయాం యోగబ్రహ్మవిద్యాయాం......' అని

వచింపబడియున్నది. అందుచే పై అనుమానము సత్యమనిపించుచున్నది.

ఈవిధముగ సమగ్ర గీతాశాస్త్రమును గీతావిద్యార్థిలోకమునకు ముందుంచిన శ్రీచరణతీర్థులు ధన్యులు. ఈసందర్భమున నతని వాక్యములు గమనార్హము. 'ఆత్మస్తుతిదోషము గలుగుచున్నను, గీతాశాస్త్రమును, గీతాపాఠకులకు—యిట్టి సేవాభాగ్యము జేసికొను అదృష్టము ప్రథమతః ఓటో ష్రాడర్ పండితునకు, ద్వితీయతః గోండాల్ రసశాలకును చెందియున్నది. అనేక విద్వాంసులు గీతా సమస్యల ననేకము సూచించియున్నారు. 745 శ్లోకముల గీతా ప్రచురణమున నింక ననేక, నూత్న సమస్యలుత్పన్నములు. వాని బరిశీలించి, వివరించి, నివారింపజేయుట యీ క్లుప్తమైన ఉపోద్ఘాతములో నసాధ్యము. అందులకు గొంత కృషిగావింపబడియున్నది. అయినను అనేక సమస్యలు సమస్యలుగనే యుండిపోయినవి. వాని విషయము భవిష్యత్కాలమునకు నిలిపివేయబడినది' అని ఆ పండితుని వాక్యములు. యథార్థమున నంతియే. విశాలబుద్ధి సద్విమర్శాదృష్టి విచారించుచో కఠినములని భావింపబడు అనేక సమస్యలుగూడ నదృశ్యములగును. విమర్శకులకు అట్టి దృష్టి ప్రథమతః ప్రధానముగ నవసరము. పాక్షికభావములు, మతాభిమానములు, పట్టుదలలు, చారిత్రక గవేషణాశీలునకు దూరములు. అవి యథార్థమును మరుగుపరచి, కృత్రిమరూపముల సత్యభావన గలుగజేయును. అందుచే నీ ప్రాచీన గీతాప్రతిని గీతాభిమానులు పరిశీలించి, సత్యమారసి, సంపూర్ణ గీతాశాస్త్ర వ్యాప్తికై బూనుకొందురుగాక అని మా ఆశయము.

ఆంధ్రదేశమున నీ ప్రాచీన గీతావ్యాప్తికొరకు యీ ప్రచురణమునకై మా గ్రంథమాలకు అవకాశమొసంగిన శ్రీ రసశాల ఔషధాశ్రమమువారికి మా యానందమును, ఆంధ్రులతరఫున ధన్యవాదములను అందజేయుచున్నాము.

ప్రస్తుత ప్రచురణము ఆంధ్రలోకమునకు కేవల పరిచయమునకై గావింపబడినది. ఈ గీతాప్రతి దేశమున నాదరణము నొంది, మున్ముందు టీకా తాత్పర్య వివరణములతో సర్వాంగసుందరముగ ప్రత్యక్షమగునుగాక అని ఆశించుచున్నాము.

హరిః ఓం తత్ సత్

బాపట్ల
15-8-1962

(మొదటి ముద్రణము నుండి)

పారాయణ క్రమము

విఘ్నేశ్వర ప్రార్థనము

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥

విష్వక్సేన ప్రార్థనము

యస్య ద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్ ।
విఘ్నం నిఘ్నంతి సతతం విష్వక్సేనం తమాశ్రయే ॥

సరస్వతీ ప్రార్థనము

యా కుందేందుతుషారహారధవళా యా శుభ్రవస్త్రాన్వితా
యా వీణావరదండమండితకరా యా శ్వేతపద్మాసనా ।
యా బ్రహ్మాచ్యుతశంకరప్రభృతిభిర్దేవైస్సదాపూజితా
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేషజాడ్యాపహా ॥

గురు ప్రార్థనము

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్పరంబ్రహ్మా తస్మై శ్రీ గురువే నమః ॥

గుకారో హ్యంధకారస్స్యాత్ రుకారస్తన్నిరోధకః ।
అంధకార నిరోధిత్వాత్ గురురిత్యభిధీయతే ॥

అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా ।
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీ గురువే నమః ॥

అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః ॥

బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిమ్।
ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యమ్
ఏకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతమ్
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి ॥

వ్యాసమహర్షి స్తోత్రము

వ్యాసం వశిష్ఠనప్తారం శక్తేః పౌత్రమకల్మషమ్ ।
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్ ॥

వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః ॥

అచతుర్వదనో బ్రహ్మా ద్విబాహురపరో హరిః ।
అఫాలలోచనశ్శంభుః భగవాన్బాదరాయణః ॥

నమోఽస్తు తే వ్యాస విశాలబుద్ధే
ఫుల్లారవిందాయతపత్రనేత్ర ।
యేన త్వయా భారతతైలపూర్ణః
ప్రజ్వాలితో జ్ఞానమయప్రదీపః ॥

శ్రీకృష్ణ స్తుతి

కృష్ణాయ వాసుదేవాయ హరయే పరమాత్మనే ।
ప్రణతక్లేశనాశాయ గోవిందాయ నమో నమః ॥

అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః ॥

బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిమ్।
ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యమ్
ఏకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతమ్
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి ॥

వ్యాసమహర్షి స్తోత్రము

వ్యాసం వశిష్ఠనప్తారం శక్తేః పౌత్రమకల్మషమ్ ।
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్ ॥

వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః ॥

అచతుర్వదనో బ్రహ్మ ద్విబాహురపరో హరిః ।
అఫాలలోచనశ్శంభుః భగవాన్బాదరాయణః ॥

నమోఽస్తు తే వ్యాస విశాలబుద్ధే
ఫుల్లారవిందాయతపత్రనేత్ర ।
యేన త్వయా భారతతైలపూర్ణః
ప్రజ్వాలితో జ్ఞానమయప్రదీపః ॥

శ్రీకృష్ణ స్తుతి

కృష్ణాయ వాసుదేవాయ హరయే పరమాత్మనే ।
ప్రణతక్లేశనాశాయ గోవిందాయ నమో నమః ॥

ఏకో మంత్రో దేవకీపుత్రనామ
కర్మాప్యేకం దేవకీపుత్ర సేవా ॥

ధ్యానము

కరకమల నిదర్శితాత్మముద్రః
పరికలితోన్నతబర్హి బర్హచూడః ।
ఇతరకరగృహీత వేత్ర తోత్రః
మను హృది సన్నిధిమాతనోతు కృష్ణః ॥

ఆతామ్రపాణికమలప్రణయత్తతోదం
ఆలోలహారమణికుండలహేమసూత్రమ్ ।
ఆవిశ్రమాంబుకణమంబుదనీలమవ్యాత్
ఆద్యం ధనంజయరథాభరణం మహోనః ॥

అగ్రే కృత్వా కమపి చరణం జానునైకేన తిష్ఠన్
పశ్చాత్పార్థం ప్రణయసజుషా చక్షుషాఽవేక్షమాణః ।
సవ్యే తోత్రం కరసరసిజే దక్షిణే జ్ఞానముద్రాం
ఆబిభ్రాణో రథమధివసన్ పాతునస్సూతవేషః ॥

పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేన స్వయం
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యే మహాభారతమ్ ।
అద్వైతామృతవర్షిణీం భగవతీమష్టాదశాధ్యాయినీం
అంబ త్వామనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్ ॥

గీతా మాహాత్మ్యము

ధరోవాచ

భగవన్పరమేశాన భక్తిరవ్యభిచారిణీ
ప్రారబ్ధం భుజ్యమానస్య కథం భవతి హే ప్రభో 1

విష్ణురువాచ

ప్రారబ్ధం భుజ్యమానోపి గీతాభ్యాసరతస్సదా
స ముక్తస్స సుఖీ లోకే కర్మణా నోపలిప్యతే 2

మహాపాపాది పాపాని గీతాధ్యానం కరోతిచేత్
క్వచిత్ స్పర్శం న కుర్వంతి నళినీదళమంభసా 3

గీతాయాః పుస్తకం యత్ర యత్ర పాఠః ప్రవర్తతే
తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్ర వై 4

సర్వే దేవాశ్చ ఋషయో యోగినః పన్నగాశ్చ యే
గోపాల గోపికావాపి నారదోద్ధవపార్షదైః 5

సహాయో జాయతే శీఘ్రం యత్ర గీతా ప్రవర్తతే
యత్ర గీతావిచారశ్చ పఠనం పాఠనం శ్రుతమ్
తత్రాహం నిశ్చితం పృథ్వి నివసామి సదైవ హి 6

గీతాశ్రయోహం తిష్ఠామి గీతా మే చోత్తమం గృహమ్
గీతాజ్ఞానముపాశ్రితః త్రీన్లోకాన్పాలయామ్యహమ్ 7

గీతా మే పరమా విద్యా బ్రహ్మరూపా న సంశయః
అర్ధమాత్రాక్షరా నిత్యా స్వనిర్వాచ్యపదాత్మికా 8

చిదానందఘనే కృష్ణేనోక్తా స్వముఖతోర్జునమ్
వేదత్రయీ పరానంద తత్త్వార్థజ్ఞానమంజసా 9

యోష్టాదశజపేన్నిత్యం నరో నిశ్చలమానసః
జ్ఞానసిద్ధిం స లభతే తతో యాతి పరం పదమ్ 10

పాఠే సమర్థస్సంపూర్ణే తదర్థం పాఠమాచరేత్
తదా గోదానజం పుణ్యం లభతే నాత్ర సంశయః 11

త్రిభాగం పఠమానస్తు గంగాస్నానఫలం లభేత్
షడంశం జపమానస్తు సోమయాగఫలం లభేత్ 12

ఏకాధ్యాయం తు యో నిత్యం పఠతే భక్తిసంయుతః
రుద్రలోకమవాప్నోతి గణో భూత్వా వసేచ్చిరమ్ 13

అధ్యాయ శ్లోకపాదం వా నిత్యం యః పఠతే నరః
స యాతి నరతాం యావన్మనుకాలం వసుంధరే 14

గీతాయాః శ్లోకదశకం సప్త పంచ చతుష్టయమ్
ద్వౌ త్రీనేకం తదర్థం వా శ్లోకానాం యః పఠే న్నరః 15

చంద్రలోకమవాప్నోతి వర్షాణామయుతం ధ్రువమ్
గీతాపాఠసమాయుక్తో మృతోఽమానుషతాం వ్రజేత్ 16

గీతాభ్యాసం పునః కృత్వా లభతే ముక్తిముత్తమామ్
గీతేత్యుచ్చారసంయుక్తో మ్రియమాణో గతిం లభేత్ 17

గీతార్థశ్రవణాసక్తో మహాపాపయుతోపి వా
వైకుంఠం సమవాప్నోతి విష్ణునా సహ మోదతే 18

గీతార్థం ధ్యాయతే నిత్యం కృత్వా కర్మాణి భూరిశః
జీవన్ముక్తస్స విజ్ఞేయో దేహాంతే పరమం పదమ్ 19

గీతామాశ్రిత్య బహవో భూభుజో జనకాదయః
నిర్ధూతకల్మషా లోకే గతా హ్యంతే పరం పదమ్ 20

గీతాయాః పఠనం కృత్వా మాహాత్మ్యం నైవ యః పఠేత్
వృథా పాఠో భవేత్తస్య శ్రమ ఏవ ఉదాహృతః 21

ఏతన్మాహాత్మ్యసంయుక్తం గీతాభ్యాసం కరోతి యః
స తత్ఫలమవాప్నోతి దుర్లభాం గతిమాప్నుయాత్ 22

సూత ఉవాచ

మాహాత్మ్యమేతద్గీతాయాః మయా ప్రోక్తం సనాతనమ్
గీతాంతే చ పఠేద్యస్తు యదుక్తం తత్ఫలం లభేత్ 23



ఓమ్

శ్రీమద్ భగవద్గీతా

ఓం నమః। శ్రీ గణేశాయ నమః। శ్రీ శారదాయై నమః

శ్రీ బ్రహ్మవిష్ణుమహేశ్వరేభ్యో నమః

అథ శ్రీ భగవద్ గీతా ప్రారంభః ఓం నమః।

ప్రథమోఽధ్యాయః

ధృతరాష్ట్ర ఉవాచ :

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సర్వక్షేత్రసమాగమే
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ 1

సంజయ ఉవాచ :

దృష్ట్వా తు పాండవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా
ఆచార్యముపసంగమ్య, రాజా వచనమబ్రవీత్ 2

పశ్యైతాం పాండుపుత్రాణామాచార్య మహతీం చమూమ్
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా 3

అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః 4

ధృష్టకేతుశ్చేకితానః కాశిరాజశ్చ వీర్యవాన్
పురుజిత్కుంతిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః 5

యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః 6

అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్బ్రవీమి తే 7

భవాన్భీష్మశ్చ కర్ణశ్చ కృపః శల్యో జయద్రథః
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తిశ్చ వీర్యవాన్ 8

అన్యే చ బహవః శూరా మదర్థే త్యక్తజీవితాః
నానాశస్త్రప్రహరణా నానాయుద్ధవిశారదాః 9

అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్
పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్ 10

అయనేషు తు సర్వేషు యథాభాగమవస్థితాః
భీష్మమేవాభిరక్షంతు భవంతః సర్వ ఏవ హి 11

తస్య సంజనయన్హర్షం కురువృద్ధః పితామహః
సింహనాదం వినద్యోచ్చైః శంఖం దధ్మౌ ప్రతాపవాన్ 12

తతః శంఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః
సహసైవాభ్యహన్యంత స శబ్దస్తుములోభవత్ 13

తతః శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ
మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః 14

పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః 15

అనంతవిజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః
నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ 16

కాశ్యశ్చ పరమేష్వాసః శిఖండీ చ మహారథః
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః 17
పాంచాలశ్చ మహేష్వాసో ద్రౌపదేయాశ్చ పంచ చ *
సౌభద్రశ్చ మహాబాహుః శంఖాన్దధ్ముః పృథక్ పృథక్ 18
స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్
నభశ్చ పృథివీం చైవ తుములోఽభ్యనునాదయన్ 19
అథ వ్యవస్థితాన్దృష్ట్వా ధార్తరాష్ట్రాన్కపిధ్వజః
ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః
హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే 20
ఉభయోః సేనయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత
యావదేతాన్నిరీక్షేహం యోద్ధుకామానవస్థితాన్
కైర్మయా సహ యోద్ధవ్యమస్మిన్ రణసముద్యమే
యోత్స్యమానానవేక్షేహం య ఏతేఽత్ర సమాగతాః
ధృతరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః 23
ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత
ఉభయోః సేనయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ 24
భీష్మద్రోణప్రముఖతః సర్వేషాం చ మహీక్షితామ్
ఉవాచ పార్థ పశ్యైతాన్సమవేతాన్ కురూనితి 25
తత్రాపశ్యత్ స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్
ఆచార్యాన్మాతులాన్భ్రాతౄన్పుత్రాన్పౌత్రాన్ సఖీంస్తథా
శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి 26

తాన్సమీక్ష్య స కౌంతేయః సర్వాన్బంధూనవస్థితాన్
కృపయా పరయాఽఽవిష్టః సీదమానోఽబ్రవీదిదమ్ 27

దృష్ట్వేమాన్స్వజనాన్కృష్ణ యుయుత్సూన్సమవస్థితాన్
సీదంతి సర్వగాత్రాణి ముఖం చ పరిశుష్యతి 28

వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే
గాండీవం స్రంసతే హస్తాత్ త్వక్ చైవ పరిదహ్యతే 29

న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః
నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ 30

న చ శ్రేయోఽనుపశ్యామి హత్వాఽఽహవే స్వబాంధవాన్
న కాంక్షే విజయం కృష్ణ న రాజ్యం న సుఖాని చ 31

కిం నో రాజ్యేన గోవింద కిం భోగైర్జీవితేన వా
యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ 32

త ఏవేమేఽస్థితా యోద్ధుం ప్రాణాంస్త్యక్త్వా సుదుస్త్యజాన్
ఆచార్యాః పితరః పుత్రాస్తథైవ చ పితామహాః 33

మాతులాః శ్వశురాః పౌత్రాః శ్యాలాః సంబంధినస్తథా
ఏతాన్న హంతుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన 34

అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిము మహీకృతే
నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిః స్యాజ్జనార్దన 35

పాపమేవాశ్రయేదస్మాన్హత్వైతానాతతాయినః
తస్మాన్నార్హా వయం హంతుం ధార్తరాష్ట్రాన్ స్వబాంధవాన్
స్వజనాన్హి కథం హత్వా సుఖినః స్యామ మాధవ 36

యద్యప్యేతే న పశ్యంతి లోభోపహతచేతసః
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్ 37
కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుమ్
కులక్షయకృతం దోషం సంపశ్యద్భిర్జనార్దన 38
కులక్షయే ప్రణశ్యంతి కులధర్మాః సనాతనాః
ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోభిభవత్యుత 39
అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః 40
సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ
పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః 41
దోషైరేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః 42
ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన
నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ 43
అహో బత మహత్ పాపం కర్తుం వ్యవసితా వయమ్
యద్రాజ్యసుఖలోభేన స్వజనాన్హంతుముద్యతాః 44
యది మామప్రతీకారమశస్త్రం శస్త్రపాణయః
ధార్తరాష్ట్రా రణే హన్యుస్తన్మే క్షేమతరం భవేత్ 45
ఏవముక్త్వాఽర్జునః సంఖ్యే శోకసంవిగ్నమానసః
ఉత్సృజ్య సశరం చాపం రథోపస్థ ఉపావిశత్ 46

ఇతి శ్రీ భగవద్ గీతాయాం ప్రథమోధ్యాయః

శ్రీమద్ భగవద్గీతా

సాంఖ్య యోగ

ద్వితీయోఽధ్యాయః

సంజయ ఉవాచ :

తం తథా కృపయాఽఽవిష్టమశ్రుపూర్ణాకులేక్షణమ్
సీదమానమిదం వాక్యమువాచ మధుసూదనః 1

శ్రీ భగవానువాచ :

కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్
అనార్యజుష్టమస్వర్గ్యమకీర్తికరమర్జున 2

మా క్లైబ్యం గచ్ఛ కౌంతేయ నైతత్త్వయ్యుపపద్యతే
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప 3

అర్జున ఉవాచ :

కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన 4

గురూనహత్వా హి మహానుభావాన్
శ్రేయస్కరం భైక్ష్యమపీహలోకే
న త్వర్థకామాస్తు గురూన్నిహత్య
భుంజీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్ 5

న చైతద్విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః
యానేవ హత్వా న జిజీవిషామ
స్తేనః స్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః 6

కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్ 7

నహి ప్రపశ్యామి మమాపనుద్యాత్
యః శోకముచ్ఛోషణమింద్రియాణామ్
అవాప్య భూమావసపత్నమృద్ధం
రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ 8

సంజయ ఉవాచ :

ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతపః
న యోత్స్య ఇతి గోవిందముక్త్వా తూష్ణీం బభూవహ 9

తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత
సేనయోరుభయోర్మధ్యే సీదమానమిదం వచః 10

శ్రీ భగవానువాచ :

*త్వం మానుష్యేణోపహతాంతరాత్మా
విషాదమోహాభిభవాద్విసంజ్ఞః
కృపాగృహీతః సమవేక్ష్య బంధూ
నభిప్రపన్నాన్ముఖమంతకస్య 11

అశోచ్యానన్వశోచం స్త్వం ప్రాజ్ఞవన్నాభిభాషసే
గతాసూనగతాసూంశ్చ నానుశోచంతి పండితాః 12

న హ్యేవాహం జాతు నాసం న త్వం నామౌ జనాధిపా
న చైవ న భవిష్యామః సర్వే వయమితఃపరమ్ 13

దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా
తథా దేహాంతరప్రాప్తిర్ధీరస్తత్ర న ముహ్యతి 14

మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణసుఖదుఃఖదాః
ఆగమాపాయినోఽనిత్యాస్తాం స్తితిక్షస్వ భారత 15

యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ
సమదుఃఖ సుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే 16

నాఽసతో విద్యతే భావో నాఽభావో విద్యతే సతః
ఉభయోరపి దృష్టాంతస్త్వనయో స్తత్వదర్శిభిః 17

అవినాశి తు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్
వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి 18

*ఆదావంతే చ యన్నాస్తి వర్తమానేపి తత్తథా
వితథైః సదృశాః సంతోఽవితథా ఇవ లక్షితాః 19

అంతవంత ఇమే దేహా నిత్యస్యోక్తాః శరీరిణః
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత 20

య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతం
ఉభౌ తౌ న విజానీతో నాఽయం హంతి న హన్యతే 21

స జాయతే మ్రియతే వా కదాచి
న్నాయం భూత్వా భవితా వా న భూయః

అజో నిత్యం శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే 22

వేదాఽవినాశినం నిత్యం య ఏనమజమవ్యయమ్
కథం స పురుషః పార్థ హన్యతే హంతి వా కథమ్ 23

వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ 24

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావక
న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః 25

అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవ చ
నిత్యః సర్వగతః స్థాణురచలోఽయం సనాతనః 26

అవ్యక్తోఽయమచింత్యోఽయమవికార్యోఽయముచ్యతే
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి 27

అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్
తథాపి త్వం మహాబాహో నైనం శోచితుమర్హసి 28

జాతస్య హి ధ్రువం మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ
తస్మాదపరిహార్యేఽర్థే నాత్ర శోచితుమర్హసి 29

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా 30

ఆశ్చర్యవత్ పశ్యతి కశ్చిదేనా
మాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః
ఆశ్చర్యవచ్చైనమన్యః శృణోతి
శృత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ 31

దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత
తస్మాత్ సర్వాణి భూతాని నాత్ర శోచితుమర్హసి 32

స్వధర్మమపి చావేక్ష్య న వికంపితుమర్హసి
ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే 33

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్
సుఖినః క్షత్రియాః పార్థ లభంతే యుద్ధమీదృశమ్ 34

అథచేత్ త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి
తతః స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి 35

అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయామ్
సంభావితస్య చాకీర్తిర్మరణాదతిరిచ్యతే 36

భయాద్రణాదుపరతం మంస్యంతే త్వాం మహారథాః
ఏషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవం
అవాచ్యవాదాంశ్చ బహూన్వదిష్యంతి తవాఽహితాః
నిందంతస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ 38

హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్
తస్మాదుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః 39

సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి 40

ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి 41

నేహాతిక్రమనాశోస్తి ప్రత్యవాయో న దృశ్యతే
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ 42

వ్యవసాయాత్మికా బుద్ధిరేకైవ కురునందన
బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ 43

యామిమాం పుష్పితాం వాచం ప్రవదంత్యవిపశ్చితః
వేదవాదపరాః పార్థ నాన్యదస్తీతి వాదినః 44

కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలేప్సవః
క్రియావిశేషబహులా భోగైశ్వర్యగతిః ప్రతి 45

భోగైశ్వర్యప్రసక్తానాం తయాఽపహృతచేతసామ్
వ్యవసాయాత్మికా బుద్ధిః సమాధౌ న విధీయతే 46

త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ 47

యావానర్థ ఉదపానే సర్వతః సంప్లుతోదకే
తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః 48

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన
మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగోస్త్వకర్మణి 49

యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ
సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే 50

*యస్య సర్వే సమారంభా నిరాశీర్బంధనా స్త్విహ
త్యాగే యస్య హుతం సర్వం స త్యాగీ స చ బుద్ధిమాన్ 51

దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః 52

బుద్ధియుక్తో జహాతీమే ఉభే సుకృతదుష్కృతే
తస్మాత్ యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్ 53

కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః
కర్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛంత్యనామయమ్ 54

యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి
తదా గంతాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ 55

శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా
సమాధావచలా బుద్ధిస్తదా యోగమవాప్స్యసి 56

అర్జున ఉవాచ :

స్థిరప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ
స్థిరధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేచ్ఛ కిమ్ 57

శ్రీకృష్ణ ఉవాచ :

ప్రజహాతి యదా కామాన్ సర్వాన్పార్థ మనోగతాన్
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థిరప్రజ్ఞస్తదోచ్యతే 58

దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే 59

యః సర్వత్రానభిస్నేహ స్తత్తత్ప్రాప్య శుభాశుభమ్
నాభినందతి న ద్వేష్టి స్థిరప్రజ్ఞ స్తదోచ్యతే 60

యదా సంహరతే చాయం కూర్మోంగానీవ సర్వతః
ఇంద్రియాణీంద్రియార్థేభ్యః స్థిరప్రజ్ఞ స్తదోచ్యతే 61

విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః
రసవర్జం రసోప్యస్య పరం దృష్ట్వా నివర్తతే 62

యత్తస్యాఽపి హి కౌంతేయ పురుషస్య విపశ్చితః
ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః 63

తాని సంయమ్య మనసా యుక్త ఆసీత మత్పరః
వశే హి యస్యేంద్రియాణి స్థిరప్రజ్ఞ స్తదోచ్యతే 64

ధ్యాయతో విషయాన్పుంసః సంగ స్తేషూపజాయతే
సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే 65

క్రోధాద్భవతి సంమోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమః
స్మృతిభ్రంశాత్ బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి 66

రాగద్వేషవిముక్తస్తు విషయానింద్రియైశ్చరన్
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి 67

ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే 68

నాస్తిబుద్ధిరయుక్తస్య న చాయుకస్య భావనా
న చాభావయతః శాంతిరశాంతస్య కుతః సుఖమ్ 69

ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి 70

తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః
ఇంద్రియాణీంద్రియార్థేభ్యః స్థిరప్రజ్ఞా చ సా స్మృతా 71

యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ
యస్యాం జాగ్రతి భూతాని సా రాత్రిః పశ్యతో మునేః 72

ఆపూర్యమాణమచలప్రతిష్ఠం
సముద్రమాపః ప్రవిశంతి యద్వత్
తద్వత్కామా యం ప్రవిశంతి సర్వే
స శాంతిమాప్నోతి న కామకామీ 73

*యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః
విజానతామవిజ్ఞాతం విజ్ఞాతమవిజానతామ్ 74

*ప్రతిబోధేన తత్ బ్రహ్మ విదిత్వా లభ్యతేఽమృతమ్
బ్రహ్మ లబ్ధ్వా నైవ కించిల్లబ్ధవ్యమవశిష్యతే 75

*బ్రహ్మజ్ఞానం బ్రహ్మలాభ ఏకమేవ ద్విధోదితమ్
జ్ఞాత్వా లబ్ధ్వాథవా హ్యేతత్ శాంతిమాప్నోతి శాశ్వతం 76

విహాయకామాన్ యః సర్వాన్పుమాంశ్చరతి నిస్పృహః
నిర్మమో నిరహంకారః స శాంతిమధిగచ్ఛతి 77

*యదా సర్వే ప్రముచ్యంతే కామా యస్య హృది స్థితాః
స భవత్యమృతో మర్త్యో బ్రహ్మ చాత్ర సమశ్నుతే 78

*యదా సర్వే ప్రభిద్యంతే హృదయ స్యేహ గ్రంథయః
స భవత్యమృతో మర్త్య ఏతావదనుశాసనమ్ 79

*భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః
క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే 80

ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి
స్థిత్వాస్యామంతకాలేపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి 81

ఇతి శ్రీ భగవద్గీతాయాం ద్వితీయోఽధ్యాయః

శ్రీమద్ భగవద్గీతా

కర్మయోగ

తృతీయోఽధ్యాయః

అర్జున ఉవాచ :

జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన
తత్ కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ 1

వ్యామిశ్రేణైవ వాక్యేన బుద్ధిం మోహయసీవ నః
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్ 2

శ్రీ భగవానువాచ :

లోకేస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయాఽనఘ
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ 3

న కర్మణామనారంభాన్నైష్కర్మ్యంపురుషోఽశ్నుతే
న చ సంన్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి 4

నహి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః 5

కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్
ఇంద్రియార్థాన్ విమూఢాత్మా మిథ్యాచారః సఉచ్యతే 6

యస్త్వింద్రియాణి మనసా నియమ్యాఽరభతేర్జున
కర్మేంద్రియైః కర్మయోగమసక్తః స విశిష్యతే 7

నియతం కురు కర్మ త్వం కర్మజ్యాయో హ్యకర్మణః
శరీరయాత్రాపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః 8

యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః
తదర్థం కర్మ కౌంతేయ ముక్తసంగః సమాచర 9

సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః
అనేన ప్రసవిష్యధ్వమేష వో స్త్విష్టకామధుక్ 10

దేవాన్ భావయతాఽనేన తే దేవా భావయంతు వః
పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ 11

ఇష్టాన్కామాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః
తైర్దత్తా న ప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః 12

యజ్ఞశిష్టాశినః సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః
భుంజతే తే త్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్ 13

అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్నసంభవః
యజ్ఞాద్ భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః 14

కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ 15

ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః
అఘాయురింద్రియారామో మోఘం పార్థ స జీవతి 16

యస్త్వాత్మరతిరేవ స్యాదాత్మతృప్తశ్చ మానవః
ఆత్మన్యేవ చ సంతుష్టస్తస్య కార్యం న విద్యతే 17

నైవ తస్య కృతేనార్థో నాఽకృతే నేహ కశ్చన
న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః 18

తస్మాదసక్తః సతతం కార్యం కర్మ సమాచర
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః 19

కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి 20

యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః
స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే . 21

న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన
నానవాప్తమవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి 22

యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః 23

ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహమ్
సంకరస్య చ కర్తాస్యాముపహన్యామిమాః ప్రజాః 24

సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత
కుర్యాద్విద్వాంస్తథాఽసక్తశ్చికీర్షుర్లోకసంగ్రహమ్ 25

న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం కర్మసంగినామ్
యోజయేత్సర్వకర్మాణి విద్వాన్ యుక్తఃసమాచరన్ 26

ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి భాగశః
అహంకారవిమూఢాత్మా కర్తాహమితి మన్యతే 27

తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః
గుణా గుణార్థే వర్తంత ఇతి మత్వా న సజ్జతే 28

ప్రకృతేర్గుణసంమూఢాః సజ్జంతే గుణకర్మసు
తానకృత్స్నవిదోమందాన్ కృత్స్నవిన్నవిచాలయేత్ 29

మయి సర్వాణి కర్మాణి సంన్యస్యాధ్యాత్మచేతసా
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః 30

యే మే మతమిదం నిత్యమనువర్తంతి మానవాః
శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతే సర్వకిల్బిషైః 31

యే త్వేతదభ్యసూయంతో నాఽనువర్తంతి మే మతమ్
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ వినష్టాన్ విద్ధ్యచేతసః 32

సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతే ర్జానవానపి
ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి 33

శ్రీమద్ భగవద్గీతా

జ్ఞాన కర్మ సంన్యాస యోగః

చతుర్థోఽధ్యాయః

శ్రీ భగవానువాచ :

ఏవం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్
వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ 1

ఏవం పరంపరాప్రాప్తమిమం రాజర్షయో విదుః
స కాలేనేహ మహతా యోగో నష్టః పరంతప 2

స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ 3

అర్జున ఉవాచ :

అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః
కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి 4

శ్రీ భగవానువాచ :

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప 5

అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా 6

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ 7

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే 8

జన్మ కర్మ చ మే దివ్యమేవం యో వేత్తి తత్త్వతః
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున 9

వీతరాగభయక్రోధా మన్మయా మద్వ్యపాశ్రయా
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః 10

యే యథా మాం ప్రపద్యంతే తాం స్తథైవ భజామ్యహమ్
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః 11

కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా 12

చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగతః
తస్య కర్తారమసి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్ 13

న మాం కర్మాణి లింపంతి న మే కామః ఫలేష్వపి
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే 14

ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్ 15

కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః
తత్తే కర్మ ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ 16

కర్మణోపి హి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః 17

కర్మణ్యకర్మ యః పశ్యత్యకర్మణి చ కర్మ యః
స బుద్ధిమాన్మనుష్యేషు స చోక్తః కృత్స్నకర్మకృత్ 18

యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః 19

త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః
కర్మణ్యభిప్రవృత్తోపి నైవ కించిత్కరోతి సః 20

నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః
శారీరం కేవలం కర్మ కుర్వాన్నాప్నోతి కిల్బిషమ్ 21

యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే 22

గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః
యజ్ఞాయారభతః కర్మ సమగ్రం ప్రవిలీయతే 23

*అహమన్నం సదాన్నాద ఇతి హి బ్రహ్మవేదనమ్
బ్రహ్మవిద్గ్రసతి గ్రాసాన్సర్వంబ్రహ్మాత్మనైవ హి 24

బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతమ్
బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మ సమాధినా 25

దైవమేవాపరే యజ్ఞం యోగినః సముపాసతే
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి 26

శ్రోత్రాదీనీంద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి
శబ్దాదీన్ విషయానన్యే ఇంద్రియాగ్నిషు జుహ్వతి 27

సర్వాణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే 28

ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః 29

అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాఽపరే
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః
అపరే నియతాహారాః ప్రాణాన్ప్రాణేషు జుహ్వతి 30

సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః
యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ 31

ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే
కర్మజాన్ విద్ధి తాన్సర్వానేవం జ్ఞాత్వావిమోక్ష్యసే 32

శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే 33

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః 34

యద్‌జ్ఞాత్వా న పునర్మోహమేవం యాస్యసి పాండవ
యేన భూతాన్యశేషాణి ద్రక్ష్యస్యాత్మన్యథోమయి 35

అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి 36

యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా 37

న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి 38

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిమచిరేణాధిగచ్ఛతి 39

అజ్ఞశ్చాశ్రద్ధదానశ్చ సంశయాత్మా వినశ్యతి
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః 40

యోగసంన్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్
ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ 41

*యథా రవిః సర్వరసాన్ ప్రభుంక్తే
హుతాశనశ్చాపి హి సర్వభక్షః
తథైవ యోగీ విషయాన్ ప్రభుంక్తే
న లిప్యతే పుణ్యపాపైశ్చ శుద్ధః 42

తస్మాదజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాఽత్మనః
ఛిత్త్వైవం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత 43

